క్లుప్తంగా

ఘనంగా ముత్యాలమ్మ బోనాలు


బోనాలతో వెళ్తున్న మహిళలు

అడవిదేవులపల్లి : మండలంలోని చిట్యాల గ్రామంలో ఆదివారం నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ ఆలయంలో భక్తులు బోనాలను ఇంటి నుంచి తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. మహిళలు పెద్దఎత్తున బోనాలను నెత్తిపై పెట్టుకొని ఊరేగింపు అమ్మవారికి ఆలయం వద్దకు చేరుకొని బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకే పోటీపరీక్షలు


శాస్త్ర పాఠశాలలో పరీక్షరాస్తున్న విద్యార్థులు

మిర్యాలగూడ టౌన్ : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు పోటీ పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక శాస్త్ర పాఠశాలలో నిర్వహించిన కె సాట్ లేవల్ – 2 పరీక్ష పత్రాలను విడుదల చేసి మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించిన లెవల్ వన్ పరీక్షల్లో విజేతలైన వారికి లెవల్–2 పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షలకు వివిధ పాఠశాల నుంచి 250 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎం. చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ డి మోహన్, సింధు, శేషగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ హాలిడే ప్రకటించిన వారిపై చర్యలు తీసుకోవాలి

అడవిదేవులపల్లి : విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ పాఠశాలలకు లోకల్ హాలిడే ప్రకటించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు శ్రవణ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ అడవిదేవులపల్లి మండలంలో విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారిస్తున్న ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని ముల్కచర్ల, చిట్యాల, బాల్నేపల్లి ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారిస్తున్నారని, జనవరిలో సూర్యాపేట జిల్లా పాలకీడు ఉర్సుకు అక్కడి కలెక్టర్ పాఠశాలలకు సెలవులు ఇవ్వొద్దని చెప్పారన్నారు. అడవిదేవులపల్లి మండలంలో కొంత మంది అత్యుత్సాహం చూపిస్తున్నారన్నారు. లోకల్ హాలిడే ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అశోక్ బాబు, కళ్యాణ్, నాగరాజు తదితరులున్నారు.

కేటీఆర్‌కు ఘన స్వాగతం


స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ నాయకులు

డిండి : నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నాయకుల సన్నాహక సమావేశానికి వెళ్తున్న మాజీ మంత్రి కేటీఆర్‌కు మార్గ మధ్యలోని మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆ పార్టీ డిండి పట్టణ అధ్యక్షుడు గిరమోని శ్రీను కేటీఆర్‌కు శాలువ కప్పి సన్మానించిననంతరం కాసేపు పార్టీ నాయకులతో ఆయన మాట్లాడారు. స్వాగతం పలికిన వారిలో పలువురు మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

లేఖానంద స్వామి మరణం తీరని లోటు

రామగిరి(నల్లగొండ): నల్లగొండకు చెందిన ప్రముఖ కవి, రచయిత, నటుడు డాక్టర్ లింగనబోయిన లేఖానంద స్వామి మరణం సాహిత్య కళా రంగాలకు తీరని లోటని ప్రముఖ చరిత్రకారులు డి సూర్యకుమార్ అన్నారు. ఆదివారం నల్లగొండలోని టీఎన్జీఓ భవన్‌లో జరిగిన లేఖానంద స్వామి సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. నల్లగొండ జిల్లాలో చరిత్ర సంఘం ఏర్పాటు చేసి చరిత్రకారులకు ఒక స్ఫూర్తిని కలిగించారన్నారు. భిక్షక కుంట్ల సామాజిక జీవనం, నల్లగొండ జిల్లా నాటక సమాజాల చరిత్ర వంటి వైవిధ్యమైన అంశాలపై పరిశోధన చేశారన్నారు. కోమలి కళా సమితి అధ్యక్షుడు బక్క పిచ్చయ్య మాట్లాడుతూ కోమలి కళా సమితికి జాతీయస్థాయిలో పేరు ప్రతిష్టలు రావడంలో లేఖానంద స్వామి కీలకపాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో కవులు మేరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ బెల్లి యాదయ్య, వేముల ఎల్లయ్య, మునాసు వెంకట్, పెరుమాళ్ళ ఆనంద్, డాక్టర్ సాగర్ల సత్తయ్య, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య,శీలం భద్రయ్య, సిలివేరు లింగమూర్తి, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, బోధనం నర్సిరెడ్డి, రఘుపతి, లక్ష్మీ నరసింహారావు, జియల్ కుమార్, భాస్కర్ శ్రవణ్, పాల్గొన్నారు.

గంగదేవర జాతర ప్రారంభం

- నేడు అమ్మవారికి ప్రత్యేక పూజలు
- పిలిస్తే పలికే యాదవుల ఆరాధ్య దైవం
- పెద్ద ఎత్తున తరలిరానున్న భక్తులు

వేములపల్లి : మండలంలోని బుగ్గబావిగూడెం గ్రామ శివారులో నార్కట్‌పల్లి– అద్దంకి రహదారిని అనుకొని ఉన్న గుట్టలో సహజసిద్ధంగా వెలసిన గంగాభవాని దేవత అమ్మవారిని యాదవులు తమ ఆరాధ్య దైవంగా భావిస్తారు. గుట్ట పరిసర ఏడు గ్రామాల యాదవులు ఎంతో భక్తిశ్రద్ధలతో డోలు, భేరీల మోతలతో, గజ్జెల లాగులతో, వీరగోలలు చేతబూని ఓ లింగా... ఓ లింగా అంటూ రకరకాల విన్యాసాలతో అమ్మవారికి సమర్పించే పూజా, నైవేధ్యాలతో కూడిన బోనం గంపలు నెత్తిన పెట్టుకోని ఆయా గ్రామాల నుంచి ఊరేగింపుగా బయలుదేరి ఆదివారం అర్ధరాత్రి వరకు ఏడు గ్రామాల యాదవులు మొక్కు గంపలతో గుడి వద్దకు చేరుకోని వంశ పూజారులతో పూజలు నిర్వహిస్తామని యాదవ పెద్దలు తెలిపారు.

పురాణ కథ

తమ పూర్వీకులైన యాదవులు తమ గొర్రెల మందల మేపుటకు గుట్టకు వచ్చారట. ఆ సందర్భంగా గుట్ట కొండరాళ్ల మధ్య గుహలో సహజసిద్ధంగా కొలువైన గంగాభవాని దేవతను గుర్తించి తమను, తమ గొర్ల మందలను చల్లగా కాపాడు తల్లి అని వేడుకోని పూజలు నిర్వహించారంట. పిలిస్తే పలికే తల్లిగా మొక్కితే వరాలిచ్చే దేవతగా తలిచి ప్రతి రెండేళ్లకొకసారి యాదవ పెద్దలు గుట్టలో గల గుహ వద్దకు చేరుకోని ×అమ్మా గంగాభవాని€ ఉన్నావా అని పిలిచేవారట. వారి పిలుపుకు బదులుగా గుహ నుంచి ఉన్నానని బదులు వినిపించేదంటా. ఆ


మకర తోరణాన్ని తీసుకెళ్తున్న భక్తులు

పిలుపును విన్న యాదవులు, వారితోపాటు పరిసర గ్రామాల యాదవులు కలిసి జాతర ఏర్పాట్లు షురూ చేసేవారని పెద్దలు చెబుతారు.

బద్దెపాలతో పూజ మొదలు...

బుగ్గబావిగూడెం, వేములపల్లి, తిమ్మారెడ్డిగూడెం, పచ్చారుగ్డ, కుక్కడం, చింతలగూడెం, గంధ్రవానిగూడెం గ్రామాల యాదవులు ఆదివారం రాత్రి వరకు గుడి వద్దకు చేరుకోని వంశ పూజారులచే గుడి నుంచి అమ్మవారిని బయటకు తీసుకొచ్చి ప్రతిష్ఠించి పాలవెల్లి కట్టి ధూప, దీప నైవేధ్యాలతో రాశిబోనం పెట్టి బద్దెగొర్లను మొదటగా అమ్మవారికి బలిచ్చి(బద్దెపాలతో) పూజను ప్రారంభిస్తారు. ఆ తరువాతనే అందరూ వారి వ్యక్తిగత యాటలను అమ్మవారికి బలిచ్చి తమ తమ మొక్కులను తీర్చుకుంటారు. ఈ సందర్భంగా రాత్రి గుడి వద్ద అమ్మవారి కథను చెప్పిస్తారు. సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

జాతరకు భూమిని కేటాయించాలి

పెరుగుతున్న యాదవ కుటుంబాలతోపాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి విశేషంగా జాతరకు తరలి వస్తున్నందున జనాధారణను దృష్టిలో పెట్టుకోని గుడి(గుట్ట) పరిసర ప్రాంతాల్లో గల ప్రభుత్వ


గంగమ్మ తల్లి ఆలయం

భూమిని గుర్తించడంతోపాటు కేటాయించిన భూమికి హద్దులు నిర్వహించి ఆలయ కమిటీకి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని యాదవ పెద్దలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. జాతరకు యాదవ కుటుంబాలు తమ బంధువులను పిలుచుకోని వ్యక్తిగతంగా టెంట్లు వేసుకోవడంతో స్థల సమస్య ఏర్పడుతుందని యాదవ భక్తులు పేర్కొంటున్నారు. అద్దంకి రహదారిని అనుకోని గుడి(గుట్ట) ఉండడంతో నిత్యం తిరిగే లారీలు, ఇతర వాహనదారులు సైతం తమ వాహనాలను ఆపుకోని భక్తిశ్రద్ధలతో తమ ప్రయాణం సుఖవంతంగా జరగాలని తల్లిని వేడుకున్నారు.

జాతరను ప్రభుత్వం గుర్తించాలి..

ఉమ్మడి నల్లొండ జిల్లాలో జరిగే అతిపెద్ద జాతరలు దురాజ్‌పల్లి, ఎర్రబెల్లి ఆ తరువాత అంతటి ప్రాధాన్యత గల మూడోది బుగ్గబావిగూడెం గంగదేవర జాతర. ఆ జాతరకు జిల్లా నలుమూలల నుంచి వస్తున్న విశేష ప్రజాధరణను గుర్తించి ప్రభుత్వం జాతరకు తగిన స్థలం, అందుకు తగ్గ నిధులు కేటాయించాలని భక్తులు కోరుతున్నారు. జాతర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు దోహదపడాలని పలు గ్రామాల యాదవులు కోరుతున్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా బోధన

నాగార్జునసాగర్ : కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వం సర్కారు బడులు, గురుకులాల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ ఉత్తమైన విద్యాబోధన అందిస్తున్నట్లు ఎంజేపీటీ జిల్లా రీజనల్ కో–ఆర్డినేటర్ షకీన అన్నారు. ఆదివారం నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని మహాత్మాజ్యోతిభా పూలే బీసీ బాలుర సంక్షేమ గురుకుల పాఠశాల (ఎంజేపీటీ) 36వ వార్షికోత్సవానికి షకీన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అన్ని గురుకులాల కంటే నాగార్జునసాగర్ గురుకులానికి ఒక ప్రత్యేకత ఉందన్నారు. నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో విద్యనభ్యసిస్తేనే అనుకున్న కల సాకారమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకార్యాలను, అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్య


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న షకీన

క్రమాలు ఆహూతులను అలరించాయి. వివిధ అంశాల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజనీకాంత్, నాట్కో ఫార్మా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌పాటిల్, నాట్కో ఏజీఎం రంజిత్‌కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్రచారి, కెనరా బ్యాంకు మేనేజర్ శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

డిండి : ఈనెల 28వ తేదీన మండల కేంద్రంలో ప్రారంభమయ్యే బీజేపీ విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని ఈజే గార్డెన్‌లో ఆ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడం, నరేంద్రమోదీ మూడోసారి ప్రధానమంత్రి కావడమే లక్ష్యంగా పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పార్లమెంట్ కన్వీనర్ ప్రసాద్, సాంబయ్య, రాములు,


మాట్లాడుతున్న నాగం వర్షిత్‌రెడ్డి

ఏటి కృష్ణ, జైపాల్, వెంకటయ్య, రాఘవ, శ్రీనివాస్, సాయి, అమృత్ పాల్గొన్నారు.

విజ్ఞానాన్ని పెంచుకుంటేనే విజయం


మాట్లాడుతున్న మాలే సతీష్‌రెడ్డి

హాలియా : ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకుంటేనే విజేతలుగా నిలుస్తారని సీఐఎస్ టెక్నాలజీస్ సీఈఓ మాలే సతీష్‌రెడ్డి, ఆర్‌కె గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ కీర్తిరెడ్డి అన్నారు. హాలియా పట్టణంలోని టైం స్కూల్‌లో శనివారం రాత్రి నిర్వహించిన ఆరో వార్షికోత్సవానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి సమాజ అభివృద్ధికి పాడుపడాలన్నారు. కార్పొరేట్ స్థాయిలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యనందిస్తున్న టైం పాఠశాల యాజమాన్యాన్ని వారు అభినందించారు. విద్యార్థులు భవిష్యత్‌లో ఎలాంటి ప్రణాళికతో చదివితే సక్సెస్ అవుతారనే తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యక్తిత్వం వికాస నిపుణుడు టీ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భయాన్ని వీడి విజయం కోసం కష్టపడాలన్నారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో


సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

ప్రతిభ చాటిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ మందా నరేందర్‌రెడ్డి బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, డాక్టర్ రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజారమేష్ యాదవ్, టైం స్కూల్ డైరెక్టర్ మందా నరేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు కత్తి కోటిరెడ్డి, ఎన్ఆర్ఐ శ్రీనివాస్, పాల్గొన్నారు.

గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్

- ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి

నాగార్జునసాగర్ : గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్ ఆశయాలే గిరిజనులకు, యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని సేవాలాల్ మహారాజ్ ప్రాంగణంలో నిర్వహించిన శ్రీసంత్ సేవాలాల్ 285వ జయంతి వేడుకలకు ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డితో కలిసి హాజరై మాట్లాడారు. సేవాలాల్ మార్గం అందరికి ఆచరనీయమని, ఆహింసా మార్గాన్ని సూచించిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. ప్రతీ తండాకు సేవాలాల్ ఆశయాలను తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, వీనిలో భాగంగానే శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు అదనంగా మరో రూ.కోటిలను మంజూరు చేసిందని గుర్తుచేశారు. అంతకుముందు భోగ్ బండార్ నిర్వహించారు. ఆలిండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్‌నాయక్ అధ్య


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి

క్షతన నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, మాజీ ఎంపీపీ శంకర్‌నాయక్, ఏబీఎస్ఎస్ నాయకులు బాబురావునాయక్, భగవాన్‌నాయక్, స్కైలాబ్‌నాయక్, ప్రవీణ్‌నాయక్, రవినాయక్, సక్రునాయక్, మునినాయక్, చందులాల్, మంగ్తా, మోహన్, దినేష్, సర్దార్, మంత్రి, ప్రసాద్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం

గుర్రంపోడు : గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇచ్చి మౌలిక సదుపాయాలన్నింటిని సమ


సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

కూర్చుతామని నాగార్జునాసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కాల్వపల్లి గ్రామంలో ఉపాధిహామీ పథకం నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు త్వరతిగతిన పూర్తి చేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కౌసల్యా భాస్కర్‌రెడ్డి, నాయకులు సూదిని జగదీశ్వర్ రెడ్డి కమతం జగదీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణం


మారేపల్లిలో వేంకటేశ్వర స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

హాలియా : అనుముల మండలంలోని మారేపల్లిలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం తెల్లవారు జామున స్వామి అమ్మవార్ల తిరుకల్యాణం (తలంబ్రాలు) వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఎస్‌బీ శేషాచార్యులు ఆధ్వర్యంలో గజవాహన సేవ, గరుడ సేవ, ఆరగింపు, తీర్థప్రసాద వినియోగం పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వేద మంత్రాల నడుమ మంగళవాయిద్యాలతో శ్రీ వేంకటేశ్వరస్వామి తిరుకల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు తలంబ్రాల బియ్యాన్ని తెచ్చి దేవుడికి సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణరెడ్డి, ఆలయ చైర్మన్ మట్టపల్లి వెంకన్న, దేవాలయ అధికారి అంబటి నాగిరెడ్డి, దేవాలయ పరిశీలకులు ఈసం రమేష్, మాజీ సర్పంచ్ బరపటి సరితశ్రీను, మాజీ చైర్మన్ గడిద శ్రీకాంత్, నాయకులు గండు వెంకటేశ్వర్లు, అనుముల యాదయ్య, ముత్తయ్య, మెండె ఏడుకొండలు, ఈదయ్య, అశోక్, చక్రపాణి, హనుమంతు, వినయ్, నగేష్, నాగరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షిక బ్రహ్మోత్సవాలు


దేవాలయం ఎదుట పూజలు నిర్వహిస్తున్న మహిళలు

పెద్దవూర : మండలంలోని పాల్తీతండాలో గిరిజనులు ఆరాధ్యదైవంగా భావించే శ్రీమేరభవాని, తుల్జాభవాని, సేవాలాల్ గణపతి సింహవాహన సహిత ధ్వజస్తంభ దివ్య దేవాలయ ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలను ఆదివారం తండావాసులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి వేదపండితుల మంత్రోచ్ఛరణలతో పూజలు నిర్వహించారు. శనివారం రాత్రి గిరిజన సంప్రదాయం ప్రకారం దేవాలయం ముందు తండా పెద్దల సమక్షంలో ఆలయ పూజారి పాల్తీ రాము భోగ్ నిర్వహించారు. ఆదివారం ఉదయం తండాలోని ప్రతి ఇంటి నుంచి డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా అమ్మవారికి మహిళలు బోనాలను తీసుకెళ్లి మొక్కులను సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పాల్తీ చంద్యా నాయక్, పాల్తీ శ్రీధర్‌నాయక్, డాక్టర్ పాల్తీ శ్రీకాంత్‌నాయక్, రవీందర్, హేమానాయక్, శంకర్ నాయక్, రాము, శ్రీనునాయక్, లాలూనాయక్, తాజ్యానాయక్, నాగేందర్, బాబురావు, రాంబాబు, కోటేష్, వీరాసింగ్, శివ, స్వామి, సక్రు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామి అనుగ్రహం పొందాలి


పూజల్లో పాల్గొన్న రవీంద్రకుమార్

చందంపేట : సీతారామచంద్రస్వామి అనుగ్రహంతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం చందంపేట మండలంలోని పెద్దమూల గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ధ్వజ స్తంభ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాల సర్వయ్య, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, మోహన్‌కృష్ణ, అనంతగిరి, శంకర్ నాయక్, తులసిఇరాం, బొడ్డుపల్లి కృష్ణ, సత్యనారాయణ, వడ్త్య బాలు, రవి, శోభన్, సైదులు, అంజి, వెంకటయ్య, శ్రీను పాల్గొన్నారు.

అయ్యప్ప దేవాలయంలో..

దేవరకొండ : పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో ఆదివారం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ద్వితీయ పుష్కర కుంభాభిషేకం, చండి హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన పూజల్లో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ముత్యాల సర్వయ్య, నీలా రవి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

317జీఓ సవరణపై కమిటీ ఏర్పాటు హర్షణీయం

మిర్యాలగూడ టౌన్ : బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 317 జీఓ సవరణపై కమిటీ ఏర్పాటు చేయడం హర్షణీయమని తెలంగాణ బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు ధశరథ నాయక్ అన్నారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ జీఓతో సుదూర ప్రాంతాల్లో విధులను నిర్వహిస్తు ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు. ఉద్యోగులు అభిప్రాయాలు తీసుకోకుండా ఏకపక్షంగా తీసుకువచ్చిన జీఓతో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ సమావేశంలో బంజార ఉద్యోగుల సంఘం నాయకులు గోపినాయక్, మక్లానాయక్, సైదానాయక్, లాలునాయక్, శ్రీనునాయక్, రమేష్‌నాయక్, చినానాయక్, హరినాయక్, కోట్యానాయక్ తదితరులున్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


పెద్దవూరలో నాటి గురువులతో పూర్వ విద్యార్థులు

పెద్దవూర : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995–96 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 29ఏళ్ల తర్వాత అంతా ఒకే వేదికపై కలసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పూర్వ విద్యార్థులంతా కలిసి తమ అనుభవాలను, క్షేమ సమాచారాలను చర్చించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన నాటి గురువులను పూలమాలతో సత్కరించి శాలువాలతో సన్మానించారు. జ్ఞాపికలను అందించారు. అనంతరం అంతా కలిసి బోజనాలు చేశారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రస్తుత హెచ్ఎం తరి రాము, నాటి గురువులు కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి, సీతారామ శర్మ, సీతాకళ్యాణి, రాంరెడ్డి, పూర్వ విద్యార్థులు సీఐ ఏడుకొండలు, వెంకట్, శ్రీరాములు, సైదిరెడ్డి, జ్యోతి, రవీందర్‌రెడ్డి, రాము, నాగార్జున, సత్యనారాయణ, శ్రీను, లక్ష్మణ్, స్వప్న, మమత, శారద, పూలమ్మ, అరుణ, వెంకటమ్మ పాల్గొన్నారు.

కమిటీలను పూర్తి చేయాలి

నల్లగొండటౌన్: షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం పట్టణ, మండల, డివిజన్ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తుల మల్లేశం అన్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో జరిగిన జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి సంతాపం ప్రకటించి మౌనం పాటించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గొల్లపూడి జయపాల్, గౌరవ సలహాదారు దాసరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు జగన్‌కుమార్, వెంకటేశ్వర్లు, కార్యదర్శి సహదేవ్, సహాయ కార్యదర్శి శోభన్, యాదయ్య, మధు ఉన్నారు.

ప్రజాపాలన చూసే పార్టీలోకి చేరిక


కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

డిండి : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా పాలనను చూసే కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సింగరాజుపల్లిలోని వివిధ పార్టీలకు చెందిన దాదాపు 20మంది నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కుండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ శేఖర్‌రెడ్డి, వెంకటయ్య, లాలూనాయక్, శ్రీనివాస్‌రావు, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

చితకబాది పోలీసులకు అప్పగింత

అడవిదేవులపల్లి : వివాహితతో సఖ్యతగా మెలుగుతున్న వ్యక్తిని ఆమె భర్త పట్టుకుని పోలీసులకు అప్పగించాడు. ఈ ఘటన శనివారం అర్ధరాత్రి అడవిదేవులపల్లిలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నిడమనూరు మండలం వెనిగండ్ల గ్రామానికి చెందిన ఓ మహిళతో అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన శంకర్‌కు 2007లో వివాహం జరిగింది. అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌తో ఆ మహిళకు పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్తా వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ వ్యవహారం మూడేళ్లుగా కొనసాగుతుండటంతో ఈ శంకర్ తన భార్యను మందలించాడు. దీంతో ప్రియుడి ప్రొద్బలంతో భర్త, అత్త, మామలు వేదిస్తున్నారంటూ సదరు మహిళ గృహ హింస కేసు పెట్టించింది. ఈ కేసులో ఆ వివాహిత భర్త శంకర్ జైలు శిక్షను కూడా అనుభవించాడు. అనంతరం భర్తతో విడిపోయి అదే గ్రామంలో అద్దె ఇంట్లో నివాసం ఉంటుంది. ఈ క్రమంలో సదరు మహిళ ప్రియుడితో వివాహేతర సంబంధం కొనసాగిస్తుండగా శనివారం అర్ధరాత్రి సమయంలో పోలీసులకు సమాచారం ఇచ్చి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కుటుంబ సభ్యులు అతడిని చితకబాది పోలీసులకు అప్పగించారు. అనంతరం శంకర్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఈ భార్యభర్తల కేసు కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్నందున ఇరు వర్గాల వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించినట్లు ఎస్ఐ హరిబాబు తెలిపారు.

29న జీవధ్వజ ప్రతిష్ఠాపన మహోత్సవం


ప్రతిష్ఠాపన మహోత్సవానికి సిద్ధమైన ఆలయం

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని గోసువారిగూడెంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించి ముత్యాలమ్మ అమ్మవారి ప్రతిష్ఠాపన ఆలయంలో ఈనెల 29న శ్రీ కనకదుర్గ, మహాలక్ష్మి, మహా సర్వసతి, గణపతి, సుబ్రమణ్వేశ్వర నవగ్రహా సమేత జీవధ్వజ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని తాటిపాముల నరసింహామూర్తి, శివరామ శర్మల వేత మంత్రోత్సవాల మధ్య నిర్వహించనున్నారు. ఈ నెల 27న ఉదయం మంగళవాయిద్యాలు, మండపం వద్ద దేవతల పూజలు, జీవ ధ్వజ పూజ మహోత్సవం నిర్వమించనున్నారు. భక్తులకు అసౌకర్యాలకు గురి కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు.

